విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 23 జనవరి 2025 8 పేజీలు

సర్వదర్శనం టోకెన్లపై...

టీటీడీ తాజా నిర్ణయం



విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. టోకెన్ లేని భక్తులకు 05 గంటల సమయం పడుతుంది. నిన్న 21వ తేదీన స్వామి వారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 60,581 స్వామివారికి తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 19,228 నిన్న శ్రీవారి వారి హుండీ ఆదాయం 4.04 కోట్లు కాగా స్లాటేడ్ సర్వదర్శనం టోకెన్ల జారీపై టిటిడి అధికారులు తాజా సమాచారం ఇచ్చారు. ఈనెల 23వ తేదీ నుంచి అంటే గురు వారం నుంచి ఎస్ఎస్‌డి టోకన్లను ఏ రోజుకు ఆ రోజే జారీ చేయనున్నామని తెలిపారు. ఈ టోకన్లను భక్తులు అలిపిరి దగ్గర ఉన్న భూదేవి కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ వద్దనున్న విష్ణు నివాసం బస్టాండ్ వద్ద ఉన్న శ్రీనివాసం కౌంటర్లలో గతంలో మాదిరిగానే పొంద వచ్చు వైకుంఠ ద్వార దర్శన నేపథ్యంలో సర్వదర్శనం టోకెన్ల కోటాను ఈనెల 17వ తేదీ నాటికి పూర్త యిన విషయం తెలిసిందే 20వ తేదీ నుంచి సర్వ దర్శనం టోకెన్లను జారీ

2లో

బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించాలి: కలెక్టర్

సామాన్య భక్తులకే పెద్ద పీట - వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ప్రకారం దర్శనం: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

ఆన్‌లైన్ ద్వారా దర్శనం టోకన్లు జారీ - గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చర్యలు

మహాశివరాత్రిపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం

- వార్త 8లో

అధికార లాంఛనాల నడుమ...

అమర జవాన్ అంత్యక్రియలు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్, పలువురు ప్రజాప్రతినిధులు

2లో

ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో

స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి :

నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకునే క్రమంలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బైరాగిపట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ నగర మహాసభ విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సత్తివేడు నియోజకవర్గంలో ఉన్న షెడ్‌లో ఈ జిల్లా వాసులకు కాకుండా ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఈ జిల్లా నిరుద్యోగులకు నిరాశ మిగిల్చడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు.

2

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు

- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం...
- జిల్లాలో వసతి గృహాలు బాగుకు రూ.6కోట్ల నిధులు
- శ్రీకాళహస్తిలో బాగు చేసిన వసతి గృహం ప్రారంభం
- ఎమ్మెల్యే బొజ్జల చొరవపై కలెక్టర్ అభినందన

- వార్త 2లో

టీటీడీ తాజా నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి) చేయట్లేదు టిటిడి అధికారులు అయినప్పటికీ టోకన్లు లేని భక్తులను 20వ తేదీ నుంచే క్యూ లైన్ లో శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. టోకెన్ల జారీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేసినందు వల్ల అవి లేకపోయినప్పటికీ క్యూ లైన్ ద్వారా నేరుగా శ్రీవారిని దర్శించుకోవచ్చని వెల్లడించారు. అప్పట్లో, ఇప్పుడు తాజాగా ఎస్ ఎస్ డి టోకన్లను జారీ చేయడాన్ని పునరుద్ధించుచున్నారు, 23వ తేదీ నాడే అధ్యయనోత్సవాలు తిరుమలలో ముగియబోతున్నాయి కిందటి నెల 30వ తేదీన ఈ అధ్యయనోత్సవాలు ఆరంభం అయిన విషయం తెలిసిందే 24వ తేదీన తిరుమల నంబి చెంతకు శ్రీ మలయప్ప స్వామి వేంచేపు చేస్తారు 25న సర్వ ఏకాదశి 27న మాస శివరాత్రి 29వ తేదీన శ్రీ పురందర దాస ఆరాధన మహెూత్సవాలు జరగనున్నాయి.

జవాన్ అంత్యక్రియలు

విశాలాంధ్ర- చిత్తూరు: కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో జరిగిన భీకర పోరాటంలో మరణించిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం వీర జవాన్ కార్తీక్ కు తన స్వగ్రామమైన బంగారుపాళ్యం మండల, ఎగువ రాగిమానుపెంటలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు,చిత్తూరు ఎం ఎల్ ఏ లు కే.మురళీ మోహన్, గురజాల జగన్మోహన్, చూడ చైర్పర్సన్ హేమలత, చిత్తూర్ నగర మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర జవాన్ కార్తీక్ యాదవ్ కాశ్మీర్ సరిహద్దుల్లో ఆదివారం ఉగ్రవాదులతో పోరాడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మరణించారని, వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా నిలిచి పూర్తి సహకారం అందించడానికి ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం పోరాడాలన్న యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. వీర జవాన్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. కార్తీక్ కుటుంబం వ్యవసాయంపై ఆదారపడి జీవించేవారని వారి కుటుంబానికి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం తరపున అందించే చర్యలు చేపడతామన్నారు. పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం చేసిన త్యాగం యువతకు ఆదర్శమని తెలిపారు. అమర జవాన్ మరణం అతని కుటుంబానికి తీరని లోటని, కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలో ఉన్నారని, కార్తీక్ మరణ వార్త తెలిసిన వెంటనే అతని వీరమరణం వృధా పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారని తెలిపారు. వీర జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఎగువరాగిమానుపెంటలో కార్తీక్ కుటుంబం నివాసం ఉంటున్న కాలనీకి వీరజవాన్ కార్తీక్ పేరు పెట్టేలా పంచాయతీ తరపున తీర్మానం చేయడం జరిగిందని, అతను చదువుకున్న పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు సూచన మేరకు ఎంపీ కార్యాలయ సిబ్బంది వీర జవానకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధికార లాంచినాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సందర్భంగా ఎగువ రాగి మాను పంటలో విషాదఛాయలు నెలకొన్నాయి. ముందుగా వీర జవాన్ పార్థివ దేహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ప్రజాప్రతినిధులు విద్యార్థులు తరలివచ్చారు.

స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి) అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో ఖాళీగా ఉన్న 11 పోస్టులను భర్తీ చేస్తూ ఆ ఉద్యోగాలన్నీ తిరుపతి జిల్లా స్థానికులకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు ఎంతోమంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉండడం ఈ రాష్ట్రానికి మంచిది కాదన్నారు ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల హామీలు నిలబెట్టుకోలేని పరిస్థితులలో ఉన్నాడని మంత్రి లోకేష్ ఉద్యోగాలకు అందరికీ సరైన న్యాయం చేస్తామని పత్రికలకే ప్రకటన చేస్తున్నారు తప్ప ఇప్పటివరకు ఒక్క నిరుద్యోగులు కూడా న్యాయం చేయలేని పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో ఉన్న నిరుద్యోగులకు టీటీడీలో మరిన్ని ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ప్రజా ఆందోళనకు రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ మహా సభ లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.రామకృష్ణ వివిధ ప్రజా సంఘాల నాయకులు కే.పద్మనాభరెడ్డి ఉదయ్ కుమార్ హరికృష్ణ మోహన నాగభూషణం నాగరాజు ఎస్ కే భాష తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: కార్పొరేట్ హాస్టళ్లకు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఆయన శ్రీకాళహస్తి పట్టణంలో అధ్వాన స్థితిలో ఉండి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి చొరవతో బాగు చేసిన వసతి గృహాన్ని ఆయనతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక నిధులు కూడా కేటాయించినట్లు చెప్పారు. బాలికలు బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని నెల క్రితం ఎమ్మెల్యే తనిఖీ చేసినప్పుడు అక్కడ పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని, ఆయన తన సొంతంగా పనులు ప్రారంభించి విద్యార్థులకు మరుగుదొడ్లు, గదులు, వంటగది తదితర వాటిని అన్ని వసతులతో సమకూర్చి అందజేశారన్నారు. విద్యార్థులందరిని ప్రశాంత వాతావరణంలో చదువుకోవడానికి వీలు కల్పించారని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన నెల లోపే బాగు చేశారని ఎమ్మెల్యేను కొనియాడారు. బాలికలు నెలకు కాస్మోటిక్ చార్జీలు కింద రూ. 250 అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు ప్రభుత్వం రూ.6కోట్ల నిధులు మంజూరు చేసిందని వీటితో పాడైన భవనాలను మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారికి కావలసినవి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్లు, బెడ్లు, వాష్ ఏరియా, 24 గంటల ఇంటర్నెట్ సదుపాయం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఒక సాంఘిక సంక్షేమ వసతిగృహాన్ని అన్ని రకాల వసతులతో ఆదర్శ వసతి గృహంగా తీర్చిదిద్దారని, జిల్లాలోని మిగిలిన వసతి గృహాలను కూడా ఇదే తరహాలో చేసే విధంగా ఒక కార్యాచరణ మొదలు పెట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. నెల కిందట తాను సాంఘిక సంక్షేమ బాలికల వసతి నీ తనిఖీ చేయగా దారుణంగా ఉండేదని రెండునెలల్లో బాగు చేయిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చి, నెలలోనే బాగు చేసి ఇచ్చామన్నారు. ఈ హాస్టల్‌ను రాష్ట్రంలోని అన్ని వసతి గృహాలకంటే బెస్ట్‌గా తయారు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో ఏడు హాస్టల్లో ఇదే స్థితిలో ఉన్నాయని, అందులో ఇప్పటికీ నాలుగింటిని బాగు చేశామని మిగిలిన మూడు హాస్టళ్లను కూడా ఇదేవిధంగా మోడల్ హాస్టల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. గురువారం జరగబోయే నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మోడల్ హాస్టల్ ను ఆయనకు బహుమానంగా ఇస్తున్నానని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శ్రీకాళహస్తి రూపురేఖలు మార్చుతానని ఈ సందర్భంగా తెలిపారు. ఆలయ ఈవో బాపిరెడి, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ కళాశాల అధికారి చెన్నయ్య టిడిపినాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలు వినియోగించాలి

– నగర శుభ్రతకు సహకరించండి: కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర–తిరుపతి కార్పొరేషన్: నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని దుకాణ, వాణిజ్య సముదాయాల్లోను, గృహాల లోని వారందరూ తప్పకుండా చెత్త బుట్టలను వినియోగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని రాయల్ నగర్, మారుతి నగర్, రైతు బజారు, ఎమ్మార్ పల్లి కూడలి, వెస్ట్ చర్చి తదితర ప్రాంతాల్లో బుధ వారం ఉదయం కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాల వద్ద చెత్త రోడ్లపైనే వేస్తుండడం చూసి మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాము తనిఖీ చేసిన పలు ప్రాంతాల్లోని దుకాణదారులు చెత్త బుట్టలు వినియోగించకుండా, చెత్తను కవర్లలో వేసి కాలువల్లో పడేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వలన కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగు నీరు రోడ్లపైకి వచ్చి అపరిశుభ్రంగా తయారవుతుందని అన్నారు. ప్రజలు, దుకాణదారులు చెత్త బుట్టలు వినియోగించి మీ వద్దకు వచ్చే మా సిబ్బందికి చెత్త అందించి నగరం శుభ్రంగా ఉండేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు. కాలువల్లో చెత్త తొలగించి అక్కడే వేస్తున్నారని పిర్యాదులు వస్తున్నాయని, ఆ చెత్తను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రైతు బజారు వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్డుపైన వ్యాపారాలు లేకుండా తగు చర్యలు తీసుకో.వాలని అన్నారు. రాయల్ నగర్ లోని తుడా పార్కును పరిశీలించి శుభ్రంగా ఉంచాలని, ఆట పరికరాలు మరమ్మత్తులు చేయించాలని తుడ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తుడ ఈఈ రవీంద్ర, డి.ఈ.లు, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శ్రీనాథ్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

రాకేష్ చౌదరి కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం అందజేత

విశ



విశాలాంధ్ర– చంద్రగిరి: చంద్రగిరి మండలం పరిధిలోని మామిడి మానుగడ్డ గ్రామానికి చెందిన కందులవారి పల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి ఏనుగుల దాడిలో మృతి చెందడం జరిగింది. రాకేష్ చౌదరి మృతి చెందిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఫారెస్ట్ మినిస్టర్ దృష్టికి ఎంఎల్ఎ నాని తీసుకువెళ్లారు. దానిలో భాగంగా బుధవారం కందులవారి పల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి స్వగ్రామం మామిడి మానుగడ్డ కు ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి మరియు ఫారెస్ట్ అధికారులు కలసి రాకేష్ చౌదరి కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయము, పుత్తూరు

ఆర్.ఓ.సి.నెం. 671/2007/సి1 తేది: 22.01.2025

ప్రకటన

పుత్తూరు పురపాలక సంఘ కార్యాలయము నందు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పని చేయుటకు ఈ దిగువ తెలిపిన అర్హతల మేరకు బార్ అసోసియేషన్ మెంబర్ల నుండి దరఖాస్తు కోరడమైనది.

1. స్థానిక బార్ అసోసియేషను మెంబరై, 7 సంవత్సరముల అనుభవము కలిగియుండవలెను. ఆ పట్టణములో సివిలు కోర్టు లేనిచో ఆ మునిసిపాలిటీ పరిధికి సంబంధించిన వున్న కోర్టుననుసరించి యున్న బార్ అసోసియేషను 7 సంవత్సరముల అనుభవము వుండవలెను.
2. వయస్సు 60 సం॥ లోపు ఉండవలెను.
3. మునిసిపాలిటీకి వ్యతిరేకముగా వాదించుటకు వకాలా తీసుకొన్న లాయరు మునిసిపల్ వకీలుగా (స్టాండింగ్ కౌన్సిల్) ఉండుటకు అనర్హుడు.
4. ఒక వేళ నియమాకము చేయుబడిన తదుపరి అతడు 59 సంవత్సరములు దాటి 60వ సంవత్సరములోనికి వస్తే మునిసిపల్ వకీలుగా కొనసాగుటకు వీలులేదు.

సదరు దరఖాస్తు తేది: 23.01.2025 నుండి 31.01.2025 సాయంత్రము 4.00 గం.ల లోపు శ్రీయుత కమిషనరు, పుత్తూరు పురపాలక సంఘం వారికి సీల్డ్ కవర్ నందు దాఖలు పరచవలయును. తదుపరి వివరములు కోరుటకు కార్యాలయ పని వేళల యందు పురపాలక సంఘ మేనేజర్ వారిని సంప్రదించగలరు.

ఇట్లు
కమీషనరు,
పుత్తూరు పురపాలక సంఘము

ఎంపీడీవోచే విజయ దీపిక పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-తడ : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు విజయ దీపిక పుస్తకాలను బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ్ కుమార్ ఎంపీపీ కొలవి రఘు చేతుల మీదుగా మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు విజయదీపిక పుస్తకాల పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎంపీడీవో పేర్కొన్నారు. తడ మండలం లోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థిని ,విద్యార్థులకు ఈ పుస్తకాలను పంపిణీ చేసారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసిన

వైద్య శిబిరానికి విశేష స్పందన:టీడీపీ నేతలు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని కొంగనపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వచ్చిన సుమారు 70 మంది రోగులకు అనుభవజ్ఞులైన వైద్య బృందంచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షులు ఎంపీ మునస్వామి శెట్టి, మాజీ వైస్ జడ్పీటీసీ భార్గవి చిన్నికృష్ణ , నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మరియు వైద్య బృందం రోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధి సొసైటీ నియామకం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలకు సంబంధించి అభివృద్ధి సొసైటీని నియమించారు. ఆస్పత్రి సొసైటీ చైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎంపీ డాక్టర్ గురుమూర్తి సభ్యులుగా, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సురేష్ కన్వీనర్‌గా సభ్యులుగా, పట్టణంలోని తంబుశెట్టి వీధిలో నివసిస్తున్న సామాజిక సేవ కార్యకర్త హేమభూషణం, దళితవాడలో నివసిస్తున్న మరో సామాజిక సేవకులు,దనేష్ కుమార్, పిల్లాడుగుడి వీధిలో నివసిస్తున్న మండల మహిళా సమైక్య మహిళా కార్యకర్త శోభలను సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆస్పత్రి అభివృద్ధి సొసైటీని నియమిస్తూ వైద్య ఆరోగ్య ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్టు కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సురేష్ చెప్పారు.

ఏపి ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌కి సుబ్బయ్య ఘన స్వాగతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ బి.శ్రీనివాసులుకి ఘన తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.సుబ్బయ్య ఘన స్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనార్థం స్టేట్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బోరగం. శ్రీనివాసులు బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్యతోపాటు శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీఎస్టీ సెల్ అధ్యక్షులు వెత్రి రమేష్, శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వజ్రం కిషోర్, తిరుపతి జిల్లా ఎస్టీ విద్యార్థుల సంఘం నాయకుడు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సమిష్టిగా పనిచేద్దాం: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: తిరుపతి నగర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్మార్ట్ సిటీ పనుల పూర్తికి రాష్ట్ర వాటా కింద రావాల్సిన నిధులను వీలైనంత త్వరగా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం స్మార్ట్ సిటీ, తుడాలో అభివృద్ధి పనులపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు. 19 స్మార్ట్ సిటీ పనులు పెండింగ్లో ఉండగా వీటి పూర్తి చేయడానికి నిధులు అవసరమని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణం 25కోట్లు మంజూరు చేస్తే స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు పూర్తవుతాయని అధికారులు ఆయనకు వివరించారు. గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి కేంద్రం వాటాకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా చేతులెత్తేయడంతో పనుల్లో జాప్యం చోటుచేసుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్డీఏ కూటమి ఏర్పాటైన వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం పెండింగ్లో ఉన్న రాష్ట్ర వాటాను చెల్లించడంతో మున్సిపల్ శాఖకు కేంద్రం నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు. స్మార్ట్ సిటీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధులపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో అతి త్వరలో పూర్తిగా పరిష్కారమౌతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో శెట్టిపల్లిని మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శెట్టిపల్లి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తుడా పరిధిలోకి తిరిగి తీసుకొస్తోందని ఆయన చెప్పారు. తిరుపతి అభివృద్ధి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని నెలలో ఒక రోజు నగర అభివృద్ధిపై సమీక్షించి సమన్వయ లోపం లేకుండా చూస్తే బాగుంటుందని ఆయన అధికారులు సూచించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో పార్కులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రాయలచెరువు రోడ్డు రైతు బజార్ ను ఆనుకుని నిర్మిస్తున్న తుడా టవర్స్ ను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, తుడ సెక్రటరీ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, తిరుపతి నగరపాలక సంస్థ, తుడా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌బికెఆర్ నాన్ టీచింగ్ ఉద్యోగుల

సమస్యలను పరిష్కరించండి

- డిఎస్పీకి వినతి పత్రం అందచేసిన ఏఐటియుసి, సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-గూడూరు: ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ స్టాఫ్ తమ సమస్యలను తెలియజేస్తూ గూడూరు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ గీతకుమారికి ఎన్‌బికెఆర్ నాన్ టీచింగ్ స్టాఫ్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఏఐటియుసి, సీపీఐ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులు తమ సమస్యలను తెలియజేశారు. దీనిపై పూర్తిగా విచారణ చేస్తామని డిఎస్పీ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా మాట్లాడుతూ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీ రింగ్ కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ కే కాలేజీ నుండి సక్రమంగా జీతాలు రావడంలేదని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వడం లేదని అన్నారు. దీనిపై ఉద్యోగులు లేబర్ కోర్టుకు వెళ్ళగా కోర్టు ఆదేశాలను కూడా కాలేజీ యాజమాన్యం పాటించడం లేదని అధికారుల విచారణ జరిపించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, ఏ. ఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, వెంకటయ్య, ఎన్.బి.కె.ఆర్ నాన్ టీచింగ్ స్టాఫ్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు బాబు రావు, ట్రెజరర్ గౌస్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీకి ఘనంగా నివాళులర్పిద్దాం

విశాలాంధ్ర -తిరుపతి : భారత స్వాతంత్ర సమరయోధులు ఆజాద్ హిందూ ఫౌజ్ నిర్మాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా తిరుపతి కాటన్ మిల్లు రైల్వే గేట్ వద్ద గల ఆయన విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమాన్ని ఉదయం తొమ్మిదిన్నర గంటలకు చేపడుతున్నట్టు నేతాజీ సుభాష్ ఫౌండేషన్ చైర్మన్ ఎస్ అజీమ్ భాష ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలోని అభ్యుదయ వాదులు, రాజకీయ పార్టీలు, యువజన, విద్యార్థి సంఘాల నేతలందరూ ఈ కార్యక్రమానికి హాజరై సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించాలని ఆయన తెలిపారు. దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో స్వాతంత్ర సమరయోధుల జీవిత గాథలు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆ మార్గంలో పయనించడం ద్వారా అనేక సమస్యలు పరిష్కారానికి మార్గం దొరుకుతుందని ఆయన తెలిపారు.

మొక్కలు నాటిన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆర్ఎం

విశాలాంధ్ర - తడ : స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం తడ కండ్రిక పంచాయతీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆర్ ఎం మోహన్ రెడ్డి మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం అనేది సమాజంలోని వివిధ రంగాలలో పరిశుభ్రత పారిశుధ్యాన్ని ప్రోత్సహిం చడానికి ప్రారంభించబడిన ఓ బృహత్తర కార్యమని ఇందులో భాగంగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. విద్యార్థులు మొక్కలు నాటడంతో సరిపోదని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పోషించి పర్యావర ణాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తడ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖ మేనేజర్ సాయి భరత్, ఫీల్డ్ ఆఫీసర్ భరత్ తేజ, ఎంఈఓ మల్లికార్జునరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాస్, టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - పుత్తూరు : రాష్ట్రీయ సేవ సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, డైరెక్టర్ నాగరాజు ఆదేశాలనుసారం నేడు రాచపాలెం క్లస్టర్ తొర్రూరు నందు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. టాటా ట్రస్ట్ హాస్పిటల్, తిరుపతి వారి (శ్రీకర్) ఆధ్వర్యంలో బి.పి, షుగర్, హైపటైటీస్, నోరు రొమ్ము, గర్భ సంచి వంటి ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతకుముందు క్యాన్సర్ పట్ల మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు గ్రామసర్పంచ్ వసంతమ్మ మాట్లాడుతూ రాస్ సేవలు గర్వించదగినది అని వైద్య పరీక్షలు, కంటి ఆపరేషన్ , వృత్తి శిక్షణలు , సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటివి తరుచు నిర్వహిస్తున్నారని కొనియాడారు. తదుపరి టాటా ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్ వెంకయ్య బాబు మాట్లాడుతూ గత 7 సంవత్సరం కాలంగా పుత్తూర్ పరిసరాలలో ఈ విధమైన ఆరోగ్య, అవగాహన కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి గ్రామస్థాయిలో అనేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 110 మంది మహిళలు పురుషులు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. వెంకయ్య బాబు, రెడ్డి కుమారి, మహేంద్ర, అమరావతి, రాస్ సిబ్బంది తేజ, జయలక్ష్మి, ద్రాక్షయాని, సభ్యులు, లీడర్లు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ మహాసభకు తరలిరండి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి భ్రమరాంబ హాల్ పక్కనున్న ఏఐవైఎఫ్ కార్యాలయం నందు ఈనెల జనవరి24 25 తేదీలో శ్రీకాళహస్తి జరగబోయే తిరుపతి జిల్లా ఏఐవైఎఫ్ ద్వితీయ మహాసభలో వెంకటగిరిలోని యువకులు యువతులు భారీగా తరలివచ్చి మహాసభలో పాల్గొని మన హక్కులకై పోరాడే ఏఐవైఎఫ్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఏ.జై కృష్ణ అధ్యక్షులు ఏ సాయికుమార్ సభ్యులు అజయ్ లీలా మోహన్ తిరుమలేష్ గురు పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన తోట కృష్ణయ్య

విశాలాంధ్ర-వెంకటగిరి: జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మరియు డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించడం అయినది తరువాత శ్రీ పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ కలవడం తర్వాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ కలవడం అయినది. తరువాత ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు కలవడం అయినది. అందరి నాయకుల్ని కలవడం చాలా సంతోషంగా ఉన్నది మార్చిలో జరగబోయే జనసేన పార్టీ ప్లీనరీ సదస్సుల కోసం నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని మండలాల్లో పర్యటించి పార్టీని బలోపేతం చేసేందుకు మా వంతుగా అన్ని విధాలుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలపడం అయినది.

అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి

విశాలాంధ్ర-కార్వేటి నగరం: మండల పరిధిలోని కృష్ణాపురం పంచాయతీ పొన్నగల్లు గ్రామంలో సీనియర్ టిడిపి కార్యకర్త మునెమ్మ 67 అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నమలై మాట్లాడుతూ టిడిపి పార్టీకి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈమె మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మునెమ్మ మృతదేహానికి టిడిపి నాయకులు పూల మాలేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, అయ్యప్ప మండది, సురేష్ రాజు, గణేష్ రాజు, రామచంద్ర రాజు సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

గ్రామాభివృద్ధికి అధికారులు సహకరించాలి

ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-బుచ్చి నాయుడు కండ్రిగ: గ్రామీణాభివృద్ధికి అధికారులు సహకరించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో త్రివిక్రమ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ మండలంలో సోమవారం 23 సిసి రోడ్డు పనులు చేయడం జరిగింది. కుటుంబ యజమాని మూడు నెలల క్రితం చనిపోయిన వారికి పింఛన్ కొరకు నమోదు చేయాలన్నారు. గోకులం షెడ్లు, కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తూ ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. స్మశానాలకు దారి ఉపాధి హామీ నిధుల ద్వారా మంజూరు చేసిందని సమావేశంలో వెల్లడించారు. అనంతరం ప్రజాప్రతినిధులు భవాని శంకరాపురం సర్పంచ్ రాజయ్య, కనమనంబేడు సర్పంచ్ జనార్ధన్, పలువురు ఎంపీటీసీలు నీటి సమస్య, విద్యుత్ సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు దీనిపై అధికారులపై ఆయన ఆగ్రహం చెందారు ప్రజాభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి, కాటూరు ఎంపిటిసి ఎన్.రవి, సర్పంచ్ బూదూరు వెంకటమ్మ, ఉపసర్పంచ్ కెఎం రాజా, తెలుగుదేశం నాయకులు, సముద్రాల రవి నాయుడు, కె.కార్తీక్ నాయుడు, భూపయ్య, రామదాసు, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఆర్ ఐ.మించల, నల్లయ్య,ఎన్పై విశ్వనాథ్ నాయుడు, మండల విద్యాశాఖ అధికారి కే.రవీంద్రనాథ్, ఏవో భారతి, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి

ప్రతి గ్రామంలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తాం

విశాలాంధ్ర-చంద్రగిరి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకు కట్టుబడి ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే నాని చేతుల మీదుగా పిఎంఎవై ఎన్టీఆర్ కాలనీలో నూతనంగా సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. కొబ్బరికాయ కొట్టి పులివర్తి నాని సిసి రోడ్డు ప్రారంభించారు. మొదటి విడతగా సీసీ రోడ్లకు 13 కోట్ల 17 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి పిఎంఎవై ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ వాసులు, ఎన్డిఏ కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే నాని రోడ్డు రోలర్ నడపటం కాలనీ వాసుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఎన్టీఆర్ కాలనీలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధ్యుతుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: సహృదయ సేవా సమితి ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడు డంకా అఫ్జల్ కుకార్వేటి నగరం సభ్యులు అందించిన పదకొండు వేల రూపాయలు ట్రస్టు ద్వారా పదివేల రూపాయలు బాధ్యతుడికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహృదయ సేవా సమితి సభ్యులు నామతుల్లా, తిరుమలయ్య, జై చంద్ర, సర్దార్, పన్నీర్ సెల్వం స్వామి తదితరులు పాల్గొన్నారు. సహృదయ సేవా సమితి ఆధ్వర్యంలో అనారోగ్యంగా ఉన్నవారికి సహాయం అందించడం గ్రామస్తులు పలువురు సభ్యులను కొనియాడారు.

డీఎస్పీని కలిసిన బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో బుధవారం గూడూరు బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు శివకుమార్ గూడూరు డిఎస్పీ గీతా కుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ఇందులో భాగంగా పలు సమస్యలను ఆయన డిఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి

సిపిఐ చిన్ని రాజ్ డిమాండ్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలం లోని కనమనంబేడు గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని సిపిఐ నాయకులు చిన్నిరాజ్ డిమాండ్ చేశారు. మండల సర్వసభ్య సమావేశానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం హాజరయ్యారు. సిపిఐ నాయకుడు చిన్ని రాజ్, సిపిఐ నాయకుడు కత్తి ధర్మయ్య లు గ్రామస్తులతో ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. ఇందులో భాగంగా గ్రామస్తులు ఆయనతో మాట్లాడుతూ కనమనంబేడు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలలోని సర్వే నెంబర్ 252 ,253 సుమారు ఏ 1- 50 సెంట్లు భూమి లో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమిని ఆక్రమించుకున్న వ్యక్తి స్థానికేతరుడైన డాక్టర్ బత్తయ్య నాయుడు స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసుకున్నారు. గ్రామంలో పలువురికి ఇంటి స్థలాలు లేక ఉమ్మడి కుటుంబంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ భూమి లో ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు, రెవెన్యూ అధికారులు స్థానికేతులకు అమ్ముడుపోయి ప్రభుత్వ భూమిని వారికి అప్పచెప్పి చోద్యం చేస్తున్నారని వెల్లడించారు, పేదలగోడు పట్టించుకోకుండా బత్తయ్య నాయుడుకు న్యాయం చేస్తున్నారన్నారు. ఆయన ఫెన్సింగ్ వేసుకున్న భూమిని పేదలకు పెంచాలని డిమాండ్ చేశారు, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే వివరణ అడగగా ఈ భూమి కోర్టు పరిధిలో ఉన్నందువల్ల జిల్లా ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు వారి ఉత్తర్వుల మేరకు మేము వేచి ఉన్నాము అని ఎమ్మెల్యేకి తెలిపారు. దీనిపై గ్రామస్తులు అసంతృప్తి చెంది పెన్సన్ రాళ్లను ధ్వంసం చేశారు. దీనిపై ఇబ్బంది స్వాధీనంలో ఉన్న భూమికి వేసిన పెంచి తొలగించడంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ కోర్టు ఆధీనంలో ఉన్న బత్తయ్య నాయుడు భూమికి వేసుకున్న ఫెన్సింగ్ తొలగించిన వారిపై ఫిర్యాదు చేశారు ఆయన ఫిర్యాదు మేరకు పెన్సన్ తొలగించిన వారిని చట్టప్రకారం గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో

ఉచిత మెడికల్ క్యాంప్ ప్రశంసనీయం

విశాలాంధ్ర-తిరుపతి: జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రవి మనోహర్ ఆచారి, శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ ఆచారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో టాక్సీ మరియు ఆటో డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ఈ క్యాంప్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం, హెల్మెట్ వాడకం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయడం వంటి అంశాలు కూడా చర్చించబడ్డాయి. డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు డ్రైవర్ల ఆరోగ్యం మరియు భద్రత విషయంలో అవగాహన పెంచడానికి మరియు ట్రాఫిక్ నిబంధనల తెలుసుకోవడానికి ఎంత ఉపయోగకరంగా ఉందని ముఖ్యంగా తిరుపతి నగరం ప్రపంచ ప్రసిద్ధిగాంచినందున ఇక్కడికి దేశ విదేశాల నుండి తిరుమల దర్శనార్థం వస్తుంటారు వారు ముఖ్యంగా ఈ కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు ఆర్టీవో, ట్రాఫిక్ సిఐలు సుబ్బారెడ్డి, భాస్కర్ నాయక్ మరియు సిబ్బంది ఆటో, టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులపై కమిషనర్ వైఖరి మారాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

కె.రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర–తిరుపతి: వీధి వ్యాపారులపై తిరుపతి కమిషనర్ వైఖరి మారాలి,సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ 2014 వీధి విక్రయదారుల చట్టాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు గంధమనేని శివయ్య భవన్ నందు వీధి వ్యాపారుల ముఖ్యుల సమావేశం కె బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ అసంఘటితంగా వున్న వీధి వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, వ్యాపార లైసెన్స్ లు అందించడంతో పాటు వారికి మౌలిక సదుపాయాలు అందించాలని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆజ్ఞాపించినప్పటికీ, కార్పొరేషన్ అధికారులు వీధి వ్యాపారులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణ చేశారు. కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారస్థుల జీవనోపాధి, రక్షణ,క్రమబద్ధీకరణ చట్టము 2014లో జారీచేయడం జరిగిందని, దీనిని సెంట్రల్ యాక్ట్ నెం 7/2014 అని కూడా పిలుస్తారని, ఈ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 15/6/2016 జీవో ఎం.ఎస్ నెం: 151, 31/3/2017 జీవో ఎం.ఎస్ నెం: 137 ద్వారా వీధి వ్యాపారస్థుల జీవనోపాధి, రక్షణ, క్రమబద్ధీకరణ నిబంధనలు 2017లో అమల్లోకి వచ్చాయని తెలియజేశారు.ఈ చట్టాలను అమలు చేయవలసిన అధికారులే వారి పొట్టలు కొడుతుంటే వారు ఎలా బ్రతుకాలని ప్రశ్నించారు. నగరంలో స్వచ్ఛభారత్ పేరుతో వీధి వ్యాపారులందరినీ తొలగించడం బాధ్యతారాహిత్యం అన్నారు.వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27వ తేదీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వీధి వ్యాపారులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని తెలియజేస్తామని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు కేవై రాజా, వీధి వ్యాపారుల సంఘం నగర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సరిత, భాష, రూప, మల్లికార్జున, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సిపిఐ చిన్ని రాజ్ డిమాండ్

విశాలాంధ్ర–సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమితి సమావేశం వరదయ్యపాలెం మండల కేంద్రంలో చంద్ర అధ్యక్షతన జరిగింది. సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ప్రకారం పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పేదలకు ఇస్తామన్న ఇంటి స్థలం హామీని. అలాగే ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు ఊరికి దూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతంలోఇంటి స్థలాలు ఒకటిన్నర సెంటు ఇవ్వడం జరిగిందని. వరదయ్యపాలెం మండలంలో ఇందిరానగర్ వారికి గోవింద్ రెడ్డి దరఖాస్తు వద్ద వరదయ్యపాలెం పట్టణంలో ఉన్న వారికి కడూరు ఏటిగట్టిన పేదలకు పట్టాలిచ్చారని తెలిపారు నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు నివాసయోగ్యం కానీ ప్రాంతాలు ఇంటి పట్టాలను తిరస్కరించడం జరిగిందని కూటమి ప్రభుత్వ హామీ ప్రకారం ప్రజలకు సౌకర్యంగా ఉన్న చోట మూడు సెంట్లు ఇంత స్థలాలు ఇవ్వాలని. అలాగే వారికి ప్రభుత్వం పక్కా ఇల్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు అలాగే రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను నియోజకవర్గంలో అనేక మండలాల్లో మేమే పరిష్కరిస్తాంఆర్ ఐవిఆర్ఓ సర్వే మీ గ్రామానికి వస్తారు అని మాయ మాటలు చెప్పి అర్జీలకు రసీదు ఇవ్వకుండా అనేక దగ్గర రెవెన్యూ సదస్సులలో ప్రజలను తప్పుదారి పట్టించడం జరిగిందని చిన్ని రాజు ఆరోపించారు. ఉదాహరణకు సత్తి వేడు మండలంలోని కొత్త మారి కుప్పం వరదయ్యపాలెం మండలంలోని అంబూరు బుచ్చినాయుడు కండ్రిగ మండలం లో వి ఎస్ పురంకణవనం బేడు కేవీబి పురం, పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణవనం మండలాల్లో భూ సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని మండల స్థాయి రెవెన్యూ అధికారులు రాజకీయాలకు సంబంధం లేకుండా ధనవంతుల ప్రభువులాలకు లొంగకుండా చిత్తశుద్ధితో నిజాయితీగా పారదర్శకంగా మానవత్వంతో వ్యవహరించి ఇళ్ల స్థలాల భూ సమస్యలను. పరిష్కరించాలని ఆయన కోరారు లేకుంటే రాబోయే కాలంలో ఇంటి స్థలాలు భూ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పేద ప్రజలను చైతన్యం చేసి ఐక్యపరిచి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అంబాకం చిన్నిరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సుభాష్, అన్నాదొరై, సిపిఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చంద్ర రైతు సంఘం నాయకులు ధనుంజయులు ముని చంద్ర ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవం పై అవగాహన

విశాలాంధ్ర–చౌడేపల్లి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి ఆవరణములో ఈరోజు ప్రభుత్వ ఆదేశానుసారము మండల స్థాయిలో అన్ని పాఠశాలల విద్యార్థులకు ఈనెల 25న జరగబోవు ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దేశం యొక్క అభివృద్ధిలో ఓటు యొక్క పాత్ర అనే అంశం పైన వ్యాసరచన పోటీలు వక్తృత్వపు పోటీలు క్విజ్ మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించారు ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుతారు. ఏ ప్రజాస్వామ్య దేశానికి అయినా ఆ దేశ అభివృద్ధిలో ఓటు కీలకపాత్ర పోషిస్తుంది ఒక రాజకీయ నాయకుడిని అందలమెక్కించాలన్న అధఃపాతాళానికి పడేయాలన్న ఓటే కీలకము అలాంటి ఓటును అనాలోచితంగా బాధ్యతారహితంగా వినియోగిస్తే ప్రజాస్వామ్య ఆశయాలే ప్రశ్నార్థకంగా మారుతాయి అని తెలియజేశారు విద్యార్థులు ఇప్పటినుండే ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఉద్దేశంతోనే ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ సురేంద్ర మురళి ఈశ్వర్ మధుసూదన్ రెడ్డి కవిత సుమిత్ర వెంకటేష్ సుధాకర్ శ్రీనివాసన్ రామకృష్ణ పరిమళ పాల్గొన్నారు.

మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర–చౌడేపల్లి: బుధవారం ఉదయం కరుణాకర్ రెడ్డి, రామిరెడ్డి, నగరేపల్లె గ్రామం, పెద్దపంజాణి మండలం, అను వ్యక్తి చౌడేపల్లి బస్టాండ్ షెల్టర్ లో నిలబడి ఏపీ లిక్కర్ అమ్ముతుండడంతో, సమాచారంతో వెంటనే అక్కడికి వెళ్లి, అతని అదుపులోకి తీసుకొని 24 క్వార్టర్ బాటిళ్లు ఏపీ లిక్కర్ స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడమైనది.

పాడి రైతుల అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర–గంగాధర నెల్లూరు: పాడి రైతుల అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని.. యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు బుధవారం గంగాధర్ నెల్లూరు మండలం నెలిపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా ఏడి మురళీమోహన్ మాట్లాడుతూ పశువులకు దూడలకు మేకలకు గొర్రెలకు నట్టల నివారణ మందు, పిడుదల నివారణ మందు వేయిస్తున్నామని అలాగే దూడల ఎదుగుదల పశువుల పాల దిగుబడిపై ప్రత్యేక వైద్యం నిర్వహిస్తున్నామని తెలిపారు గంగాధర్ నెల్లూరు మండలంలో విరక నెల్లూరు మహాదేవ మంగళం పంచాయతీల్లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని పాడు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందయ్య పశువైద్యాధికారి గోపాలమిత్ర తులసి పాడి రైతులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర–గూడూరు: గూడూరు పట్టణంలోని ఓం సాయి రాం వృద్ధాశ్రమంలో శ్రీకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు, మాజీ డి.ఆర్.యు. సి.సి.మెంబర్ మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవా దృక్పధాన్ని అలవరచుకోవాలన్నారు. సేవాతోనే సంతృప్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకురాలు కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్, మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో

ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ఢిల్లీ వారిచే గత నెలలో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్, మ్యాథ్స్ ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారని ఆ స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రావు జె.పవార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విద్యార్థులను అభినందిస్తూ, విజ్ఞాన శాస్త్రం, గణిత శాస్త్రం పై పట్టుసాధించడం కోసం జాతీయ స్థాయి పోటీ పరీక్షలు ఎంత గానో ఉపయోగపడుతాయన్నారు. సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో 153 మందికి గాను 34 మంది రెండవ స్థాయికి అర్హత సాధించారన్నారు. అలాగే మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో 112 మందికి 30 మంది రెండవ స్థాయికి అర్హత సాధించారని వివరించారు. ఫిబ్రవరి నెలలో తిరుపతిలో జరిగే రెండవ స్థాయి అర్హత పరీక్షకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు మండల మీట్

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డి అరుణ కుమారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలని తెలిపారు. శాఖా పరమైన అజెండాలతో హాజరుకావాలని ఆదేశించారు.

మహిళా స్వావలంబనపై శిక్షణ

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిదిలోని తమ్మినపట్నం మరియు గుమ్మళ్ళదిబ్బ గ్రామాలకు చెందిన 27 మంది మహిళలకు వేరుశెనగ చిక్కీల తయారీ రంగంలో శిక్షణ మరియు మార్కెటింగ్ విధానంలో మెలకువలపై వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి వారి బృందం ఇవ్వడం జరిగింది. మహిళా ఆర్థిక అభివృద్ధికి ఆదాని క్రిష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా ఆదానీ ఫౌండేషన్ ఈ కార్యక్రమం నిర్వహించింది. ఆదానీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సామంచి శ్రీనివాసకి ఘన సన్మానం

విశాలాంధ్ర-పుత్తూరు: భారతీయ జనతా పార్టీ తిరపతి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సామంచి శ్రీనివాసని స్థానిక తిరుపతి పార్టీ కార్యాలయంలో నగిరి నియోజకవర్గ బీజేపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం దుశాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె బాబు, అసెంబ్లీ కన్వీనర్ హరి బాబు, పుత్తూరు పట్టణ అధ్యక్షులు జై గిరి ప్రసాద్, రూరల్ అధ్యక్షులు జి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం మిట్టపల్లి గ్రామం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పశువైద్య డా. చందన ప్రియ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ను నిర్వహించారు. ఈ శిబిరం నందు పశువులు కు పిడుదుల మందు పిచికారీ చేశారు. అలాగే ఆవుల కు, దూడలకు, గొర్రెలు కు మరియు మేకల కు నట్టలు వ్యాధి నివారణకు మందులు రైతులు కు అందజేశారు. అంతేకాకుండా పెరటి కోళ్లలు కు వ్యాధి నివారణ మందులు సురఫరా చేశారు. పాడి ఆవుల కు గర్భ కోశ వ్యాధులకు చికిత్స ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సహదేవ, నాగరాజు,అనూష, సుధాకర్ ఓబులేసు, సురేష్మరియు రైతులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి: 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ డా .ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నందు ఈ నెల 26 న నిర్వహించే 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులతో జిల్లా కలెక్టర్ వర్చువల్‌గా హాజరై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డిఆర్ఓ నరసింహులు సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాజరవగా సమన్వయ సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి మౌర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు, గ్రౌండ్ నందు పోలీస్ వారు బందోబస్తు, జెండా వందనం, ఓపెన్ టాప్ జీపు ఏర్పాటు, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, శానిటేషన్, లైటింగ్ తదితర ఏర్పాట్లు మునిసిపల్ కార్పొరేషన్, తుడా వారు చేపట్టాలని, సీటింగ్, ప్రింటింగ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఇన్విటేషన్ ఏర్పాట్లను అర్బన్ తహశీల్దార్, మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, వివిధ శాఖల నుండి ప్రగతి నివేదికల మేరకు స్పీచ్ నోట్స్ తయారీ డిఐపిఆర్ఓ చూడాలని, యాంకర్ ఏర్పాటు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ ఐ అండ్ పిఆర్ సమన్వయంతో చేయాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎం అండ్ హెచ్ఓ, పారిశుద్ధ్యం, త్రాగునీరు వసతి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, నిరంతర విద్యుత్ ఏపిఎస్‌పిడిసిఎల్ వారు చేపట్టాలని, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తదితర ఏర్పాట్లు విధులు కేటాయించబడిన అధికారులు సక్రమంగా చేయాలన్నారు,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్ 11 మరియు 12 శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్స్ తప్పనిసరి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోనిచలమంగళం పంచాయతీ గ్రామంలో అంగన్వాడి పాఠశాలను ఎంపీడీవో బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలను సూచిగా పరిశుభ్రంగా అందజేయాలని సూచించారు. అంగన్వాడీ పిల్లలు కు ఆధార్ కార్డులు బర్త్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా నమోదు చేయించాలని తెలియజేశారు. అంగన్వాడి టీచర్లు సచివాలయ సిబ్బంది, సమన్వయంతో పనిచేసి అందరూ అంగన్వాడీ పిల్లలకు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డుల జారీలో ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలని, స్పెషల్ ఆధార్ క్యాంప్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమ్మణ్ణికి వెండి వాస్తువులు బహూకరణ

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారికి వెండి వస్తువులను స్థానికులు ఇమ్మానేని సత్యనారాయణ, బాబామని మరియు ఇమ్మానేని చంద్రశేఖర్ రావు, చంద్రమతి దంపతులు ఆలయం సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మికి బుధవారం అందించడం జరిగింది. సుమారు ఏడులక్షల యాభై వేల రూపాయిల విలువు చేసే సుమారు 6 కిలోల 400 గ్రాములు బరువు కలిగిన అమ్మణ్ణికి నైవేద్యం సమయం లో ప్రసాదాలకు ఉపయోగించే విదంగా రెండు ప్రసాదం వెండి గంగాళాలుతో పాటు ఒక వెండి దివిటీని కూడా ఇమ్మానేని కుటుంబం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఇమ్మానేని శ్రీనివాస రావు దంపతులు కూడా పాల్గొన్నారు.

ఎన్.బి.కె.ఆర్ అధ్యాపకునికి డాక్టర్ రేట్

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీ రింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు ప్రొద్దుటూరు సునీల్ డాక్టరేట్ అందుకున్నారు. స్ట్రెంతనింగ్ ది రిలేయబిలిటీ అండ్ కంజెషన్ కంట్రోల్ ఆఫ్ ఫ్లయింగ్ అడహాక్ నెట్వర్క్ బై ఇంప్లిమెంటింగ్ మల్టీ పాత్ రౌటింగ్ ప్రోటోకాల్స్ టు డిజైన్ ఎన్ ఇమ్యక్యులేట్ అండ్ డెన్సా డెక్రస్ టోపోలజీ ఫర్ సెక్యూర్డ్ డేటా ట్రాన్స్మిషన్ అనే అంశంపై యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రఘునాథరెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసినట్లు అధ్యాపకుడు సునీల్ తెలిపారు. ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థలో అధ్యాపకునిగా పనిచేస్తూ డాక్టరేట్ పొందడానికి ఎంతో సహాయ సహకారాలు అందించిన కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి సునీల్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ డా. వి.విజయ్ కుమార్ రెడ్డి, ప్రొఫెసర్ డా. రాజశేఖర్ రెడ్డి, డా. నారాయణరావు తోటి అధ్యాపకులు అభినందించారు.

అనారోగ్య బాధితుడికి టీడీపీ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోట: కోట పంచాయతీ పరిధిలోని దాదరాయిగుంట ప్రాంతానికి చెందిన మొత్తుపల్లి కోటయ్య అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్నాడు.దీంతో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ సూచనలతో తెలుగుదేశం పార్టీ కోటపట్టణ అధ్యక్షుడు, కోట బిట్-3 ఎంపీటీసీ షేక్ షంషుద్దీన్, టీడీపీ నాయకులు షేక్ నౌషాద్, షేక్ బాబులు బుధవారం తెలుగుదేశం పార్టీ తరపున 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కోటయ్యకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్, జలీల్ అహ్మద్ లకు మొత్తుపల్లి కోటయ్య కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నెఫ్రోప్లస్ ఆధ్వర్యంలో తిరుపతిలో డయాలసిస్ రోగుల కోసం 'ఆశాయిన్'

విశాలాంధ్ర-తిరుపతి: నెఫ్రోప్లస్, డయాలసిస్ రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి తిరుపతిలో డయాలసిస్ రోగుల కోసం ప్రత్యేకంగా 'ఆశాయెయిన్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిపిఆర్ కళ్యాణ మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా డాక్టర్ శివపర్వతి (సీనియర్ నెఫ్రాలజిస్ట్), డాక్టర్ హేమచంద్ర (ఎంఎస్ జనరల్ సర్జరీ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డయాలసిస్ రోగుల ధైర్యం, పట్టుదలను గౌరవించే అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఇదే విషయంపై నెఫ్రోప్లస్ సహ-వ్యవస్థాపకుడు కమల్ డి. షా మాట్లాడుతూ ఆశాయిన్ డయాలసిస్ రోగుల బలం సంకల్పాన్ని జరుపుకుంటుందన్నారు. నెఫ్రోప్లస్‌లో తాము విద్యకు అవకాశాలను అందించడానికి అంకితభావంతో ఉన్నామన్నారు. రోగులు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి హాజరు కావడం అనేది దాని ప్రభావం ప్రేరణకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి వెబ్‌నార్ కూడా జరిగిందన్నారు. ఈ ఈవెంట్‌కు 300 మంది రోగులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

హథిరాంజీ మఠాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తిరుపతి: హథిరాంజీ మఠాన్ని బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంధర్శించారు.120 ఏళ్ళ కిందట బిల్డింగ్ ను నిర్మించినట్లు ఇంజినీరింగ్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మఠం బిల్డింగ్ పటిష్టత పై నిపుణాలు ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు నరసింహా యాదవ్, రాజా రెడ్డి, వరప్రసాద్, కార్పొరేటర్లు నరసింహాచ్చారి, ఆర్సీ మునికృష్ణ, నైనార్ శ్రీనివాస్, సునీల్ చక్రవర్తి, కోదండ, సుధా, కేఎంకే లోకేష్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-తిరుపతి: చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వం వికాసం పై అవగాహన ఉంటే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్, రేవతి ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ పోలీస్ రామ్మూర్తి అన్నారు. తిరుపతి సత్యనారాయణపురం ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ తిరుపతి అధ్యక్షులు, రీజినల్ డైరెక్టర్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తహ సున్నీసా బేగం ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి అధ్యక్షతన వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన ఉండాలన్నారు. అప్పుడే వారి లక్ష్యాన్ని సాధించవచ్చునని చెప్పారు. ఆ దిశగా విద్యార్థిని విద్యార్థులు నేర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం తహ సున్నీసా బేగం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు వ్యక్తిత్వ వికాసంపై ఆధారపడి ఉంటుందన్నారు. చిన్ననాటి నుండి మంచి చెడులను తెలుసుకుంటూ పిల్లలు ఎదగాలని సూచించారు. అప్పుడే తల్లిదండ్రులకు సమాజానికి రాష్ట్రానికి దేశానికి మంచి జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి వ్యక్తిత్వ వికాసం పై అవగాహన ఉండాలని ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ సంధ్యారాణి ఉపాధ్యాయుల బృందం శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్స్ నాదముని, ముఖేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి నుంచి యాక్సిస్ నిఫ్టీ 500 మూమెంటం 50 ఇండెక్స్ ఫండ్

విశాలాంధ్ర-తిరుపతి: భారత్‌లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ సంస్థ, నిఫ్టీ500 మూమెంటం 50 టీఆర్ఐని ట్రాక్ చేసే యాక్సిస్ నిఫ్టీ 500 మూమెంటం 50 ఇండెక్స్ ఫండ్ పేరుతో ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్‌వో) 2025 జనవరి 24న ప్రారంభమై ఫిబ్రవరి 7 వరకు అందుబాటులో ఉంటుంది. నిఫ్టీ500 మూమెంటం 50 టీఆర్ఐ ఈ ఫండ్‌కి ప్రామాణికంగా ఉంటుందని ప్రారంభించనున్నట్లు టీ ఆర్ ఐ ఫండు మేనేజర్లు కార్తీక్ కుమార్, సచిన్ రేలేకర్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తక్కువ మొత్తంతో కూడుకున్న సాధనం ద్వారా, వృద్ధి గతిలో ఉన్న స్టాక్స్ అందించే ప్రయోజనాలను పొందేందుకు, దేశీయంగా పెట్టుబడులకు సంబంధించి ప్యాసివ్ వ్యూహాలపై భారతీయ ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆసక్తిని ఈ కొత్త ఫండ్ ప్రతిబింబిస్తుంది. ఖర్చులు తీసివేయడానికి ముందు, ట్రాకింగ్ ఎర్రర్‌కి లోబడి, నిఫ్టీ500 మూమెంటం 50టీఆర్ఐకి అనుగుణమైన రాబడులను అందించాలనేది ఈ స్కీము లక్ష్యం. అయితే, స్కీము పెట్టుబడి లక్ష్యం నెరవేరుతుందనే నిర్దిష్ట హామీ ఉండదన్నారు. ఇన్వెస్టింగ్ ఒడిదుడుకులకు తగ్గట్లుగా సర్దుకుంటూ, గత 6 నెలలు, 12 నెలలుగా మెరుగైన రాబడులు అందిస్తున్న స్టాక్స్ తీరుతెన్నులను ఇది పరిగణనలోకి తీసుకుంటుంది. అత్యుత్తమంగా రాణిస్తున్న స్టాక్స్‌పై ప్రధానంగా దృష్టి పెడుతూ, ఇటీవలి కాలంలో మెరుగైన పనితీరు కనపర్చిన స్టాక్స్, భవిష్యత్తులోనూ మరింతగా రాబడులను అందించే అవకాశాలు ఉండవచ్చనే అంచనాలతో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మదుపరులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ ఫండ్ ప్రయత్నిస్తుందన్నారు. దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డిజిటల్ అరెస్ట్ ముసుగులో

కోట్లు దోచుకుంటున్న ముఠా గుట్టు రట్టు

- ఒకరు అరెస్ట్
- రూ.24.5 లక్షలు నగదు, సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఒక కారు, బంగారం స్వాధీనం
- విలేకర్ల సమావేశంలో జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.యన్. మణికంఠ చందోలు వెల్లడి

విశాలాంధ్ర-తిరుపతి: డిజిటల్ అరెస్ట్ పేరుతో కొన్ని ముఠాలు కోట్ల రూపాయలు దోచుకుంటూ ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి సంఘటనే తిరుపతి నగరంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి తిరుపతి జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.యన్. మణికంఠ చందోలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం నందు కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి నగరానికి చెందిన సీనియర్ సిటిజన్ సుమారు 65 సంవత్సరాలు వయసు కలిగిన మహిళ తన ఇంటిలో ఉండగా వాట్సాప్ ద్వారా ఒక వీడియో కాల్ రాగా, అవతల వ్యక్తి తనను తాను ఢిల్లీ సిబిఐ అధికారులమని చెప్పి 200 కోట్లు మనీ ల్యాండరింగ్ కేసు జరిగిందని, బాధితురాలు పేరు మీద ఉన్న బ్యాంక్ అకౌంట్‌ను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వినియోగిస్తూ లావాదేవీలు జరుపుతున్నారని అందువలన అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురి చేసి, వివిధ అకౌంట్లకు ఆమె నగదు జమ చేస్తే వాటిని పరిశీలించి సదరు డబ్బులు మనీలాండరింగ్ కేసులో ఇన్వాల్వ్ కాకపోతే రిలీజ్ చేస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె వద్ద నుంచి రూ.2.5 కోట్లు నగదును వివిధ అకౌంట్లో జమ చేసుకోవడం జరిగింది. తరువాత వారు స్పందించకపోవడంతో సదరు మహిళ ఈనెల 13వ తేదీన తిరుపతి జిల్లా వెస్ట్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగా సదరు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని తిరుపతి సైబర్ క్రైమ్ టీం మరియు వెస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కేసును దర్యాప్తు చేపట్టి ముద్దాయి అకౌంట్లలో ఉన్న రూ.26 లక్షల నగదు లావాదేవీలను ఫ్రీజ్ చేశారు. ప్రధాన ముద్దాయి మరియు ఇతర సభ్యుల కొరకు పోలీసు వారితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తీవ్రమైన గాలింపు కొనసాగుతుంది. ఇతనికి సహకరించిన ప్రధాన ముద్దాయి కి అన్న అయిన పాలకొల్లు అరుణ్ వినయ్ కుమార్ రాజమండ్రికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రూ.24.5 లక్షల నగదు, ఒక కారు, రెండు సెల్ ఫోన్లు, రెండు ల్యాప్‌టాపులు, 16 గ్రాములు బంగారు, నేరం చేయడానికి సాంకేతికంగా ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎస్పీ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా దేశ వ్యాప్తంగా అనూహ్యంగా డిజిటల్ అరెస్టుల కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. హై ప్రొఫైల్ వ్యక్తులే కాదు సాధారణ వ్యక్తులను కూడా ఎంచుకుని డబ్బులు కొల్లేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు. ఏ దర్యాప్తు సంస్థలు కూడా వీడియో కాల్స్ లేదా మెసేజ్‌లు ద్వారా భయభ్రాంతులకు గురి చేసి పోలీసు, సిఐడి, సిబిఐ అరెస్టులు చేయవు. బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. తెలియని లావాదేవీలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలి. మీ బ్యాంకు, వ్యక్తిగత వివరాలను తెలియని వారు ఎవరితోనూ పంచుకోకూడదు. మనకు తెలియని నెంబర్ నుండి వాట్సాప్ వీడియో కాల్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందించకూడదని అవసరమైన సమయంలో సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 112 లేదా తిరుపతి పోలీసు వారి వాట్సాప్ నెంబర్ 80999 99977 లకు కూడా ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు కోరారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన వెస్ట్ సిఐ మురళీ మోహన్, సైబర్ క్రైమ్ సిఐ వినోద్ కుమార్, సిఐ ప్రకాష్ కుమార్, ఎస్ఐలు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించి రివార్డ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన, తిరుపతి డి.యస్.పి వెంకటనారాయణ, సి.ఐ మురళి మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌కు దక్కిన గౌరవం ఇది

వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిన్నియాదవ్‌కు ఘనసన్మానం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన వెంకటపతినగర్ సర్పంచ్ యచ్చం చిన్నియాదవ్‌ను తిరుపతి రూరల్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఘన సన్మానం చేశారు. తిరుపతి రూరల్ ఎంపీపీ కార్యాలయంలో ఆమేరకు దుశ్శాలువతో సత్కరించి, మెమెంటో బహూకరించారు. సర్పంచ్‌గా ఉన్న వ్యక్తి జిల్లా స్థాయికి ఎదగడం సర్పంచ్‌లకు దక్కిన గౌరవమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు డీవీ రమణ, జనార్దనయాదవ్, పీపాసీ, సీవీ రమణ, కోటేశ్వరరావు, సుబ్రమణ్యం రెడ్డి, విదుదల రవి, ఎంపీటీసీ శివశంకర్‌లు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడిని కలిసిన పుంగనూరు నాయకులు

విశాలాంధ్ర-పుంగనూరు: భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన జగదీశ్వర్ నాయుడును బుధవారం రోజున జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు అయుబ్ ఖాన్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతం కోసం మీ వంతు సహాయ సహకారాలు అందించాలని వారిని కోరడం జరిగింది. నన్ను సన్మానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్ నారాయణ నాగరాజా శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో 25న జాబ్ మేళా

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సమస్త ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సీడప్ డిఆర్‌డిఏ సంయుక్తంగా ప్రభుత్వ ఐటిఐ లో 25న ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించబడుతుందని ఐటిఐ ప్రిన్సిపాల్ గణేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ లోటస్ ఎంటర్ప్రైస్, శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు పాల్గొంటారని పేర్కొన్నారు. కనీస విద్యార్హత ఎంటర్ పాసై డిగ్రీ ఫెయిల్ అయిన పురుషులు స్త్రీలు పాల్గొనవచ్చునని 18-30 సంవత్సరాల వయస్సు గల యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేలాని యువకులు సద్దినేది చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. వివరాలకు అబ్దుల్ ఆసిఫ్ 8142509017 సంప్రదించవచ్చని తెలియజేశారు.

కాలం చెల్లిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవు

తిరుపతి జిల్లా మెడికల్ అండ్ డ్రగ్స్ అధికారిణి రీతూ హెచ్చరిక

విశాలాంధ్ర-పుత్తూరు : అనారోగ్యంతో బాధపడే వారికి ఔషద (మందుల షాప్) దుకాణాదారులు కాలం చెల్లిన మందులు విక్రయించడం నేరమని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా రూరల్ మెడికల్ అండ్ డ్రగ్స్ అధికారిణి రీతూ హెచ్చరించారు. బుధవారం పుత్తూరులోని కేపి ఫంక్షన్ హాల్‌లో ఔషదాలు, మందుల విక్రయదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నిషేదిత మందులు విక్రయిస్తే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వ అనుమతి లేని మందులు విక్రయించడం తగదన్నారు. హెచ్ వన్ షెడ్యూల్ డ్రగ్స్ విక్రయించడానికి డాక్టర్ అనుమతితోపాటు, తగు రిజిస్టర్ లో నమోదు చేయాలి.తమ పరిశీలినలో అనుమతి లేని మందులు దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఔషద దుకాణపు యజమాని కనీస విద్యార్హత కలిగి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వుండాలన్నారు. ప్రతి బిల్లుపై ఎం ఆర్ పి ధరలు వున్నాయో లేదో సరి చూసుకోవాల్లన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు రత్నం, సెక్రటరీ రామ్ గుప్తా, ట్రెజరర్ నరసింహారావు, పుత్తూరు మెడికల్ అండ్ డ్రగ్స్ అసోషియేషన్ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు నరసింహులు, అసోషియేషన్ సభ్యులు, ఔషద దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యల పరిష్కారానికై

26న జరిగే స్కూటర్ ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పలమనేరు: ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్.జనార్దన్ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చాపిలుపుమేరకు దేశ వ్యాప్తంగా జరిగే స్కూటర్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.జనార్దన్ పేర్కొన్నారు. బుధవారం పలమనేరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా రైతాంగం పండించే అన్ని పంటలకు కనీసం మద్దతు ధర (ఎం ఎస్ పి) కల్పించాలని ఒక సంవత్సరంకు పైగా ఉద్యమిస్తున్నా కేంద్రం సాచివేత ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. గతంలో రైతాంగ ఉద్యమానికి తల యొగ్గి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు ఉపసంహరించుకున్నా నేడు తిరిగి మరో రూపంలో దొడ్డిదారిన తిరిగి తీసుకు రా డానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. నూతన మార్కెటింగ్ చట్టాలు, జాతీయ సహకార పాలసీలు రైతాంగ వ్యతిరేక కార్పొరేట్ అనుకూల చట్టాలే నని తద్వారా రైతాంగం మరింత అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని పేర్కొన్నారు. పలమనేరు లో 26 న జరిగే స్కూటర్ ర్యాలీకి రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. కాటమయ్య, ఉపాధ్య క్షులు ఎ. రామానాయుడు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో రైతు కూ లీ సంఘం కార్యదర్శి ఉమా పతినాయుడు,, రైతుసంఘం నేతలు, మంజు, శిద్దారెడ్డిలు పాల్గొన్నారు.

చిత్రకూట్‌లో వైభవంగా శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :మహా కుంభమేళా సందర్భంగా త్రేతా యుగంలో రాములవారు సీతాదేవి, లక్ష్మణులతో కలిసి 12 సంవత్సరాలు అరణ్యవాసం చేసిన పవిత్రస్థలమైన మధ్య ప్రదేశ్ లోని చిత్రకూట్ నగరంలో ఉత్తరాది అహోబిల మఠంలో బుధవారం ఉదయం శ్రీ శ్రీనివాస కల్యాణాన్ని టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించింది. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ స్వామి వారి ఉత్సవర్లను కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఉదయం 11 నుండి 12 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మహ సంకల్పం, మాంగళ్య పూజ, మంగళ సూత్రధారణ మొదలయిన ఘట్టాలతో శాస్త్రోక్తంగా శ్రీ స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహించారు.చివరిగా శ్రీ స్వామి అమ్మవార్లకు నక్షత్ర హారతి, మంగళహారతి సమర్పించడం తో కల్యాణం దిగ్విజయంగా ముగిసింది. శ్రీవారు, అమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా తిలకించిన భక్తులు భక్తి పరవశంతో పులకించారు.ఈ కార్యక్రమంలో1008 రాజ్ గురు పీఠాదీశ్వర్ స్వామి బద్రి ప్రపన్నాచార్యజీ మహారాజ్, టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ గుణ భూషణ్ రెడ్డి, బొక్కసం ఇన్ ఛార్జ్ గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించాలి: కలెక్టర్

వివిపిలకు ప్రత్యేక స్లాట్ ప్రకారం దర్శనం: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

ఆన్‌లైన్ ద్వారా దర్శనం టోకన్లు జారీ - గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చర్యలు

మహాశివరాత్రిపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను కనీవినీ రీతిన బ్రహ్మాండంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 21నుంచి జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి స్థానిక ఆలయ పరిపాలన భవనంలో ఈవో బాపిరెడ్డి, అడిషనల్ ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారిల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో వివిధశాఖల అధికారులతో కలిసి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతం కోసం ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అవసరముందన్నారు. పరిపాలన భవనంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 2025 నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆలయ దేవస్థానం ఈ ఓ బాపిరెడ్డి,, ఆర్డీఓ శ్రీకాళహస్తి భానుప్రకాష్ రెడ్డి, పాలక మండలి సభ్యులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించిన సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్ టికెట్ల విధానాన్ని ఏర్పాటు చేయాలన్నారు. క్రౌడ్ మేనేజ్మెంట్ దృష్ట్యా ఎక్కువ సీసీ కెమెరాలు, డ్రోన్ ఏర్పాట్లు చేయాల్సిందిగా సూచించారు. బాల్య వివాహాలు నిర్మూలన దిశగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే వారికి కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. మునిసిపల్ శాఖ సమన్వయంతో పూర్తిస్థాయిలో ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు , దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. పోలీస్ శాఖ ఎలాంటి చిన్నపాటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు, భక్తులకు భద్రత , పార్కింగ్, వాహనాల మళ్లింపు వంటివి చూడాలని అన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్ , పోలీస్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేసి ప్రతి ఒక్కరు చేయాలన్నారు. మెడికల్ క్యాంపులు, 108 అందుబాటులో వుండాలని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. వీఐపీల కంటే సామాన్య భక్తులకే బ్రహ్మోత్సవాల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు చెప్పారు. వీఐపీల దర్శనం కోసం ప్రత్యేక స్లాట్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన వారికి ఎవరికి ఇబ్బంది లేకుండా ఆ సమయంలోనే వారు దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఈవోకు సూచనలు జారీ చేశారు. టిక్కెట్ల కోసం వివిధ కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది నుంచి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలు, ఈవో సమన్వయంతో బ్రహ్మో త్సవాలు బ్రహ్మాండంగా జరిగేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేలా ఏర్పాటు చేస్తున్నామని అలాగే ఆన్‌లైన్‌లో లైవ్ కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఈవోను కోరారు. ఈవో బాపిరెడ్డి మాట్లాడుతూ ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు స్వామి, అమ్మవార్లను మనసారా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అలంకరణ, విద్యుత్‌దీపాలంకరణ అద్భుతంగా చేస్తున్నామని, పార్కింగ్ ప్రదేశాలలో లైటింగ్, మరుగుదొడ్లు, సూచిక బోర్డులు పటిష్టంగా ఉండేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఆర్‌డీవో భానుప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రాణాలు చాలా విలువైనవి

హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి :కలెక్టర్

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై వాకథాన్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రాణాలు చాలా విలువైనవని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా చిత్తూరు దర్గా సర్కిల్ నుండి గాంధీ విగ్రహం వరకు వాకథాన్ కార్యక్రమాన్ని చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ తో కలసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చూడా ఛైర్మన్ కఠారి హేమలత, అడిషనల్ ఎస్పి రాజశేఖర్ రాజు, డిటిసి నిరంజన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గత మూడు సంవత్సరాల కాలంలో దాదాపు 350 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయారని, గత సంవత్సర కాలంలోనే దాదాపు 120 మంది ప్రాణాలు కోల్పోయారని, 50 శాతం ద్విచక్ర వాహనదారులు మరణించారన్నారు. జాతీయ రహదారి భద్రత పై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలకు ఉపక్రమించిందన్నారు. జనవరి 15 నుండి ఫిబ్రవరి 16వ తేది వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా రోడ్ సేఫ్టీ మీటింగ్ లు నిర్వహించామని, వాకథాన్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని కళాశాలలకు అధికారులు వెళ్ళి యువ తకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. యువత ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వలన ఖచ్చితంగా ఏదో ఒక రోజు ప్రమాదాల బారినపడతారన్నారు. చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించిన వారి కుటుంబాలు ఇబ్బందులలో పడ్డాయని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన కొద్దిపాటి గాయాలతో ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, రోడ్డు భద్రతలో భాగంగా చిత్తూరు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం లో పోలీస్ వారికి ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ రాయితీపై సొంతింటి నిర్మాణం :కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి కార్పొరేషన్: తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండే వారికి కమిషనర్ శుభవార్త తెలిపారు. ప్రభుత్వ రాయితీపై సొంతింటి నిర్మించుకొనే అవకాశం ఉన్నట్లు కమిషనర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల 50 వేల సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న లబ్ధిదారులు సంబంధిత వార్డు సచివాల యంలో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పాన్‌కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.